క్లుప్తంగా

కాళ్లకూరులో అన్నసమారాధన


అమ్మవారి సేవలో పాల్గొన్న పీవీఎల్

కాళ్ల: కాళ్లకూరులో వేంచేసి ఉన్న శ్రీశ్రీ పోలేరమ్మ జాతర మహోత్సవం సందర్భంగా ఆదివారం అఖండ అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు పాల్గొన్నారు. అనంతరం పోలేరమ్మ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి జాతర మహోత్సవాల్లో భాగంగా దాతలు, భక్తుల సహకారంతో ఏర్పాటు చేసిన సమారాధనలో పీవీఎల్ పాల్గొని భక్తులకు వడ్డన చేశారు. కాళ్లకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ దండు కృష్ణంరాజు, పార్టీ నాయకులు వేగేశ్న విజయ రామరాజు, పెనుమత్స భరత్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పీవీఎల్‌ను కలిసిన ఆర్ఐ లక్ష్మీకిరణ్


డీసీసీబీ చైర్మన్ పీవీఎల్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఆర్ఐ లక్ష్మీకిరణ్

కాళ్ల: పెదఅమిరం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజును ఆర్ఐ కె.లక్ష్మీకిరణ్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ మండలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని కోరారు. ప్రస్తుతం ఆర్ఐగా పనిచేస్తున్న రాఘవమూర్తి రాజు బదిలీపై వెళ్లగా, ఆయన స్థానంలో లక్ష్మీకిరణ్ బదిలీపై వచ్చారు.

వెంకన్నకు ఊంజల్ సేవ


ప్రత్యేక దీపాలంకరణలో స్వామి, అమ్మవార్లు

కాళ్ల: కాళ్లకూరులోని శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో శనివారం రాత్రి శ్రీ స్వామి, అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ సేవ (ఊంజల్ సేవ) వేద పండితుల నడుమ ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన కూచంపూడి రంగరాజు, పద్మావతి దంపతులు, కళారి సూర్యకాంతమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక దీపాలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పెద్దఎత్తున భక్తులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ధర్మకర్తల మండలి అధ్యక్షుడు దండు వెంకటకృష్ణంరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం.అరుణ్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కందుకూరికి ఘన నివాళి


దుంపగడప డిగ్రీ కళాశాలలో కందుకూరి చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

ఆకివీడు: నాటక రంగం గొప్ప కళ అని కందుకూరి వీరేశలింగంపై డాక్టరేట్ చేసిన డాక్టర్ ఆనంద్ కుమార్ అన్నారు. మండలంలోని దుంపగడప గ్రామంలోని వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి నిర్వహించారు. కందుకూరి చిత్రపటానికి పూలమలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ నాటకరంగ సృష్టికర్త కందుకూరి అని చెప్పారు. వీరేశలింగం పంతులు జీవితం – సంఘ సంస్కరణ దృక్పథంపై ఆయన ప్రసంగించారు. కార్యక్రమానికి ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సీహెచ్ హరనాథ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

కళాకారులకు సన్మానం

మండలంలోని పెదకాపవరం గ్రామానికి చెందిన కళాకారులు తోట సత్యనారాయణ, గాదిరాజు చిన అప్పలరాజులను నాటక రంగ దినోత్సవం సందర్భంగా నల్లజర్లలో జరిగిన ఏపీ సకల కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు.

తిరునక్షత్ర ఉత్సవాలు ప్రారంభం

నరసాపురం: పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ ఆదికేశవ ఎంబేరుమానార్ స్వామి వర్ల తిరునక్షత్ర ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 26 వరకూ జరిగే ఉత్సవాలకు సంబంధించి తొలిరోజు బాలభోగం, స్వామి వార్లను తాయార్ల సన్నిధికి చేర్చడం వంటి కృత్యాలు నిర్వహించారు. అలంకార ఉత్సవం అనంతరం పల్లకిలో అగ్రహార ఉత్సవం జరిపారు. ఆలయ ట్రస్టీ పుప్పాల ఆదినారాయణ, కార్యనిర్వాహణాధికారి చాగంటి సురేష్‌నాయుడు, అర్చకుడు సుదర్శనం శేషాచార్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

గ్రామగ్రామానా జగనన్నే మా భవిష్యత్


జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు తదితరులు


ఉణుదుర్రులో నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వీరవాసరం: జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాలను మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో గ్రామ కన్వీనర్లు, గృహ సారథులు, వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు ఆధ్వర్యంలో ఆదివారం కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిత్యం స్పందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అంతా బాసటగా నిలవాలని కోరారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు గ్రామ గ్రామాన ప్రజలంతా మద్దతు ప్రకటించడం అభినందనీయమన్నారు. ఇంటింటికి వెళ్లి వారి యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని పేర్కొన్నారు. మండల కేంద్రమైన వీరవాసరంతో పాటు రాయకుదురు, మడుగు పోలవరం, నేలపోగుల, తోలేరు, అండలూరు, నవుడూరు, బలుసుగొయ్యలపాలెం, పంజా వేమవరం, చింతలకోటి గరువు, వీరవల్లివారి పాలెం, తోకలపూడి, వడ్డిగూడెం, మత్స్యపురి, మత్స్యపురిపాలెం, తోకలపూడి, నందమూరి గరువు, పెరికిపాలెం, బొబ్బనపల్లి, మెంటేపూడి తదితర గ్రామాల్లో కార్యక్రమాలను గ్రామ కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు వైఎస్సార్ సీపీ నాయకులు ఆధ్వర్యంలో ప్రారంభించారు. జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, మండల కన్వీనర్ గూడూరి ఓంకార్, గొలగాని సత్యనారాయణ, గడ్డం భారతి, చికిలే మంగ తాయారు, ఇళ్ల పూర్ణబాలభారతి, పంజా ప్రసాదు, బీసెట్ లక్ష్మి, నేతలు జ్ఞాన సుందరరాజు, గెడ్డం భాస్కరరావు, పంజా జానకి రామయ్య, బొల్లంపల్లి శ్రీనివాస్ చౌదరి, నూకల కనకారావు, వేగేశ్న వర్మ రాజు, నాగరాజు శ్రీనివాసరాజు, కోడే అప్పారావు, కోడే వరలక్ష్మి పాల్గొన్నారు.

ఉండిలో ఉత్సాహంగా కార్యక్రమం

ఉండి: మా భవిష్యత్ మళ్లీ మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే అని ప్రజలు చెబుతున్నారని వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జీ సుందర్‌కుమార్, ఉణుదుర్రు గ్రామ సర్పంచ్ పిన్నంరాజు నాగలక్ష్మీ, ఎంపీటీసీ సభ్యులు అల్లూరి మాధవి అన్నారు. ఆదివారం గ్రామంలో నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు ఉత్సాహంగా నిర్వహించారు. ఇంటింటికీ వెళ్ళి సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటింటా వైఎస్సార్‌సీపీ నాయకులకు ప్రజలు అపూర్వస్వాగతం పలికారు. నాయకులు మాట్లాడుతూ నువ్వే మానమ్మకం జగన్ కార్యక్రమం రాజకీయాల కోసం చేపట్టింది కాదన్నారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయన్నారు. దీంతో ప్రజలంతా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనే మేలు అని జేజేలు పలుకుతున్నారని అన్నారు. సంక్షేమ లబ్ధిని నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్న ప్రజాసంక్షేమ సారథిగా ముఖ్యమంత్రికి జేజేలు పలుకుతున్నారన్నారు. అందుకే ప్రజలంతా జగనే మాకు మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంజిరాజు, గృహసారథులు గెడ్డం కాంతారావు, పొట్ల పవన్, గ్రామ వలంటీర్‌లు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై మాక్‌డ్రిల్

ఆకివీడు: అపార్ట్‌మెంట్లలో అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపక అధికారి నాగేశ్వరరావు పలు సూచనలు చేశారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ఆదివారం స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలోని అపార్ట్‌మెంట్ వద్ద ఆదివారం ప్రయోగాత్మకంగా మహిళలకు ప్రమాదాల నివారణపై తక్షణ చర్యలు, అవగాహన కల్పించారు. అపార్ట్‌మెంట్లలోని పలువురు మహిళలు పాల్గొన్నారు.

పెన్నాడలో హృద్రోగ వైద్య శిబిరం


పెన్నాడలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు గుజ్జు రవి, చిత్రంలో సర్పంచ్ చిల్లా అనూష

పాలకోడేరు: సరైన ఆహారం తీసుకుంటూ, నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని భీమవరానికి చెందిన కార్డియాలజీ వైద్యులు గుజ్జ రవి అన్నారు. బైట్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పెన్నాడలో ఉచిత గుండె వ్యాధుల వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో సుమారు 100 వంద మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. మరో 20 మందిని తదుపరి వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి రావాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని తొలుత గ్రామ సర్పంచ్ చిల్లా అనూష, మేనేజర్ అన్వేష్ బాబు, హెచ్‌ఆర్ రాజ్‌కుమార్, నాగమణి, కిరణ్, రఫి, దివ్య, ఎంపీటీసీ సభ్యులు ఆరేపల్లి పెద వెంకట స్వామి పాల్గొన్నారు.

మూడోరోజు కొనసాగిన ప్రచార భేరి


కరపత్రాలు పంపిణీ చేస్తున్న సీపీఎం నాయకులు

పాలకోడేరు: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ, సీపీఎం చేపట్టిన రాజకీయ ప్రచార భేరి మండలంలో ఆదివారం మూడో రోజు కొనసాగింది. సీపీఎం మండల కార్యదర్శి ఆశ్రియ, కార్యకర్తలు ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. రాబోయే రోజుల్లో బీజేపీని ఇంటికి పంపించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పల్లెం భీమన్న సుబ్బారావు, అప్పారావు పాల్గొన్నారు.

శెట్టిబలిజలు ఐక్యం కావాలి

పెనుగొండ: శెట్టి బలిజలు పార్టీలకతీతంగా ఐక్యతతో చైతన్యవంతులు కావాలని శెట్టి బలిజ సంఘ రాష్ట్ర నాయకులు కడలి రామ నాగగోవిందరాజులు అన్నారు. ఆదివారం సిద్ధాంతంలో నిర్వహించిన పశ్చిమ గోదావరి జిల్లా శెట్టి బలిజల ఆత్మీ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోవిందరాజులు మాట్లాడుతూ ప్రతీ శెట్టిబలిజ సంఘం వద్ద జాతి పితామాహుడు దొమ్మేటి వెంకట రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మేటి వెంకట సుధాకర్, జక్కంశెట్టి రాజేంద్ర ప్రసాద్, ఇరగవరం జెడ్పీటీసీ సభ్యుడు పంపన అంజిబాబు, జిల్లా సంఘ అధ్యక్షుడు కుక్కల శ్రీనివాసు, కట్టా మల్లేశ్వరరావు, గూడూరి హనుమంతు, అప్పారి జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కవురు శ్రీనివాస్‌కు సన్మానం


కవురు శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న దృశ్యం

వీరవాసరం: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీగా గెలుపొందిన జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్‌ను యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. రాబోయే కాలంలో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ప్రస్తుతం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు జీవీవీ రామానుజరావు, జీవీ రమణరావు, సీహెచ్ కుమారబాబ్జి, ఎం.శ్రీనివాసరావు, బి.కృష్ణారావు, నుదురుపాటి భాను మూర్తి, వి.భాస్కరరావు, పంపన సాయిబాబా, బి.అచ్చియ్య, ఎం.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

'పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం'


పూర్వ విద్యార్థుల కలయికలో కలిసిన విద్యార్థులు

కాళ్ల: కోపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పూర్వ విద్యార్థుల విరాళాలతో రూ.1.50 కోట్లతో పాఠశాల అభివృద్ధి చేయాలని నిర్ణయించుకున్నామని పూర్వ విద్యార్థి కొత్తపల్లి బంగార్రాజు చెప్పారు. ఆదివారం కోపల్లె హైస్కూల్ పూర్వ విద్యార్థులంతా 52 ఏళ్ల తర్వాత కలిసి తమ మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వివిధ వృత్తులు, వ్యాపారులు, ఉద్యోగాల్లో చొరబడిన వారంతా ఒక చోటుకు చేరి ఆటపాటలతో సందడి చేశారు. వంద మంది పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులైన కృష్ణంరాజు, అప్పలరాజులను సత్కరించారు. ఆనాడు చదువు చెప్పిన గురువులను గుర్తు చేసుకున్నారు. దేశంలో పలు నగరాలలో స్థిరపడిన వారు సైతం ఈ సమ్మేళన కార్యక్రమానికి హాజరయ్యారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూనే యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కోపల్లె హైస్కూల్‌ను జూనియర్ కళాశాలగా తీర్చిదిద్దాలని విద్యార్థులు తమ వంతు సహకారంగా ఆర్థిక సహాయం అందించి పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. కో–ఆర్డినేటర్‌గా కొత్తపల్లి బంగార్రాజు, చిలకలపల్లి కట్లయ్య, వేగేశ్న రామరాజు, సీహెచ్ఎన్ శంకర్రావు, జవ్వాది సత్యనారాయణ, రెడ్డిపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో పాఠశాల అభివృద్ధి పనులు చేపట్టేందుకు పూర్వ విద్యార్థుల కమిటీని ఏర్పాటు చేశారు. జక్కరం సర్పంచ్ కూచంపూడి పద్మావతి లక్ష్మీపతిరాజు, వేగేశ్న పుష్పవతి, పి.సత్యనారాయణ రాజు, మంతెన సుబ్బరాజు, కోపల్లె హైస్కూల్ ఉపాధ్యాయుడు గాదిరాజు కనకరాజు పాల్గొన్నారు.

కార్మిక చట్టాల మార్పును సహించేది లేదు


మెడికల్ రిప్రజెంటేటివ్స్ సమావేశం దృశ్యం

సాక్షి, భీమవరం: కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల మార్పును నిలుపుదల చేసి మెడికల్ రిప్రజెంటేటివ్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని మెడికల్ రిప్రజెంటేటివ్స్ సంఘం భీమవరం శాఖ అధ్యక్షుడు ఎస్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ వార్షిక సర్వసభ్య సమావేశం పట్టణంలోని యూటీఎఫ్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మా కంపెనీల యాజమాన్యాలు మెడికల్ రిప్స్‌ను అర్థాంతరంగా తొలగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య పరికరాలపై జీఎస్టీని తొలగించాలని కోరారు. 1976 మెడికల్ రిప్రజెంటేటివ్స్ సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయీస్ చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్.శ్రీనివాస్, కేఎం సూర్యచంద్రరాజు, కోశాధికారిగా జి.నాగేంద్ర కుమార్, ఉపాధ్యక్షులుగా కె.బాలకృష్ణ, జె.దుర్గాప్రసాద్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్.శంకర్ కుమార్‌వర్మ, సింహాద్రి శిరీష్ కుమార్, సి.వెంకట్రావు, బి.గోపీమూరి పాల్గొన్నారు.

ఘనంగా అష్టోత్తర శత కలశాభిషేకం


కలశాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్): హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి మందిరం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం అష్టోత్తర శత కలశాభిషేకం ఘనంగా నిర్వహించారు. బుద్ధరాజు వెంకటరామకృష్ణ వెంకటపద్మావతి దంపతులు కలశాభిషేకం పూజలు చేశారు. రాత్రి తాటికొండ కొటేశ్వరరావుగుప్త, సీత మహాలక్ష్మి దంపతులు ఉభయ దాతలుగా స్వామివారి గరుడవాహన సేవలో కాలనీ తిరువీధుల్లో ఊరేగారు. అధ్యక్ష, కార్యదర్శులు కంతేటి వెంకటరాజు, కుక్కల బాలవెంకతరత్నం, సభ్యులు సరిపిడకల రామారావు, జానపాటి మధుసూదనరావు, కడలి వెంకటేశ్వరరావు, అల్లం రమేష్, మట్టా నళిని మోహన్, సూర్యనారాయణరాజు, జయకుమార్, ఫణి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

విలీనం పేరుతో ఉపాధి పనులు లేక అవస్థలు


సమావేశంలో మాట్లాడుతున్న జక్కంశెట్టి సత్యనారాయణ

భీమవరం అర్బన్: మునిసిపాలిటీలో తాడేరు విలీనం పేరుతో ఉపాధి హామీ కూలీలకు పని కల్పించకపోడం వల్ల కూలీలకు ఎంతో నష్ట కలుగుతుందని, వారికి వెంటనే ఉపాధి పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, భీమవరం మండల సీఐటీయూ కార్యదర్శి ఇంజేటి శ్రీనివాస్ కోరారు. తాడేరులో ఆదివారం ఉపాధి హామీ కూలీల సమావేశం ఎస్.సుందరమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ, శ్రీనివాస్ మాట్లాడుతూ 2021 వరకు ఉపాధి హామీ పనులను కల్పించారన్నారు. భీమవరం మునిసిపాలిటీలో గ్రామాన్ని విలీనం చేసేందుకు సన్నాహాలు చేయడంతో అప్పటినుంచి ఉపాధి హామీ కూలీలకు పని దినాలను కల్పించడం లేదన్నారు. వేసవిలో ఈ పనులు ప్రతి కుటుంబానికి ఎంతో కీలకమని, వెంటనే పనులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తిరుమల వాసు, బొక్క శ్రీనివాస్, రొంజాల సావిత్రి పాల్గొన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి


వైఎస్సార్ కాలనీలో ప్రచార భేరి నిర్వహిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: పంటల గిట్టుబాటు ధరకు చట్టం ఎందుకు చేయలేకపోయిందో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని వామపక్షాల నాయకులు ఎం.వైకుంఠరావు, ఎం.ఆంజనేయులు, చెల్లబోయిన రంగారావు డిమాండ్ చేశారు. ఆదివారం వైఎస్సార్ కాలనీలో మూడోరోజు వామపక్షాల ప్రచార భేరి కొనసాగింది. ఈ సందర్భంగా జరిగిన సభలలో వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను గాలికి వదిలి దేశభక్తిని వల్లించడం అంటే ప్రజలను పక్కదారి పట్టించడమేనన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు ఎందుకు చేయలేకపోయారో బీజేపీ నేతలు ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. దేగల నాగు, డి.త్రిమూర్తులు, చల్లబోయిన వెంకటేశ్వరరావు, నాగరాజు, నాగేశ్వరరావు, కేత శ్రీను పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రాలు ప్రారంభం


మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న గ్రంధి రవితేజ


యనమదుర్రులో మజ్జిగ అందిస్తున్న రవితేజ

భీమవరం (ప్రకాశంచౌక్): శ్రీమావుళ్లమ్మవారి దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని వైఎస్సార్ సీపీ నాయకుడు గ్రంధి రవిజేత ఆదివారం ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకుడు మద్దిరాల మల్లికార్జున శర్మ పూజలు నిర్వహించారు. దాత రావాడ రామ్మోహనరావు-వరలక్ష్మి దంపతుల సహకారంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ సహాయ కమిషనర్ యర్రంశెట్టి భద్రాజీ, ఆలయ చైర్మన్ మానేపల్లి నాగేశ్వరరావు, ధర్మకర్తలు రామాయణం సత్యనారాయణ, ముత్యాల వెంకట రామారావు, మావూరి సుందరరావు, టి.భాగ్యలక్ష్మి, కె.వెంకటలక్ష్మి, జి.విజయలక్ష్మి పాల్గొన్నారు.

యనమదుర్రులో..

భీమవరం అర్బన్: తల్లిదండ్రుల పేరిట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం అభినందనీయమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువత నాయకులు గ్రంధి రవితేజ అన్నారు. యనమదుర్రు గ్రామంలో మెల్లా సరోజిని, కృష్ణమూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని రవితేజ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయనరసింహరాజు మాట్లాడారు. మండల జేసీసీ కన్వీనర్ కోమటి రాంబాబు, మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యులు బద్దా శాంతారామ్, సర్పంచ్ బూరబత్తుల రామ్మూర్తి, భోగిరెడ్డి నాని, చాగంటి శ్రీనివాస్, చందు నాని, అడబాల శ్రీనివాస్, పి.రంజిత్ కుమార్, అల్లూరి శివాజీ, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ


భీమవరంలో ప్రభుత్వ ఉద్యోగుల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న కేఆర్ సూర్యనారాయణ

సాక్షి, భీమవరం : ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిస్థితులను గమనించి సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ కోరారు. జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షుడు జీఎస్ఎస్ రాజు అధ్యక్షతన భీమవరంలోని త్యాగరాజ భవనలో ఆదివారం నిర్వహించారు. సమావేశంలో సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆస్కార్ రావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జీఎస్ఎస్ రాజు, చంద్రమౌళి పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులపై కేసులు పెట్టడం సరికాదు


సమావేశంలో మాట్లాడుతున్న రజక సంఘం నాయకులు

పాలకోడేరు: గొరగనమూడిలో గ్రామ పెద్దలపై, ప్రజాప్రతినిధులపై ఒక వలంటీర్ పోలీసు కేసులు పెట్టడాన్ని గ్రామ రజక సంఘస్తులు ఖండించారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దంగేటి కుమారి, కన్నేపల్లి సీత తదితరులు మాట్లాడారు. సదరు వలంటీర్ తమ కులానికి చెందినది అయినప్పటికీ తమతో మాటమాత్రంగా నైనా చెప్పలేదన్నారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు తమతో ఎంతోకాలంగా కలసిమెలిసి ఉంటున్నారని, అలాంటి వారిపై లేనిపోనివి సృష్టించి విభేదాలు రెచ్చగొట్టేలా వ్యవహరించడం సరి కాదన్నారు. సమస్య ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. ఆమెకు నిజంగా అన్యాయం జరిగితే సంఘం తరపున పోరాడుతామన్నారు. కార్యక్రమంలో రజక సంఘం ఉపాధ్యక్షుడు కన్నేపల్లి శ్రీనివాసరావు, దంగేటి ప్రసాద్, కన్నెపల్లి సీత, డి.కుమారి తదితరులు పాల్గొన్నారు.

కోకోనట్ మర్చంట్స్ నూతన కార్యవర్గం ఎంపిక

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు కోకోనట్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రెండోసారి కోట శేషుబాబు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఆదివారం పట్టణంలోని అసోసియేషన్ భవనంలో సంఘ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులతో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కారుమూరి నరసింహరావు ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షునిగా కోట శేషు బాబు, సెక్రటరీగా ఇనుకొండ తాతాజీ, ట్రెజరర్‌గా మాటూరి సోమేశ్వర రామ్‌కుమార్, 2024–25 సంవత్సరానికి గానూ కఠారి నాగేంద్రకుమార్ అధ్యక్షునిగా కొనసాగుతారని తెలిపారు. కార్యక్రమంలో చివటపు నాగేశ్వరరావు, నెక్కంటి సత్యనారాయణ, లంకలపల్లి సత్యరమేష్, గుండుమోగుల శ్రీనివాస్, అంగర గోపాల్‌రావు, దేవరపు లక్ష్మీనారాయణ, ఇనకొండ రంగారావు పాల్గొన్నారు.